# తెలంగాణ చరిత్ర

ప్రధాన సంపాదకులు

**వకుళాభరణం రామకృష్ణ**

సంపాదకులు

**ఆర్. సోమారెడ్డి**

**ఎ. సత్యనారాయణ**

**ఎ.ఆర్. రామచంద్రా రెడ్డి**

కార్యనిర్వహక సంపాదకులు

**కె.యస్.కామేశ్వరరావు**

సమన్వయ కార్యనిర్వాహక సంపాదకులు

**ఎ.సత్యనారాయణ**

అకడమిక్ కోఆర్డినేటర్

**సి. మృణాలిని**

ఎమెస్కో

# విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | తెలంగాణ ప్రాక్చరిత్ర - వి.వి. కృష్ణశాస్త్రి | 7 |
| 2. | తెలంగాణలో శిలా చిత్రలేఖనాలు - ఎన్. చంద్రమౌళి | 34 |
| 3. | తొలి చారిత్రిక పరిణామం - పి.వి. పరబ్రహ్మశాస్త్రి | 45 |
| 4. | శాతవాహనులు - సి. సోమసుందరరావు | 56 |
| 5. | విష్ణుకుండినులు - జె.కృష్ణప్రసాద్‌బాబు | 82 |
| 6. | సుప్రసిద్ధ శైవక్షేత్రం-కీసరగుట్ట - వి.వి. కృష్ణశాస్త్రి | 95 |
| 7. | తెలంగాణ చాళుక్య వంశీయులు-<br>వేములవాడ, ముదిగొండ చాళుక్యులు - కె. సూర్యనారాయణ | 105 |
| 8. | మాన్యఖేట/మాల్‌ఖేడ్ రాష్ట్రకూటులు - ఎస్.ఎస్.రామచంద్రమూర్తి | 131 |
| 9. | కళ్యాణ చాళుక్యులు - కె.ఎస్. కామేశ్వర రావు | 148 |
| 10. | చాళుక్య-చోళులు - జె. దుర్గాప్రసాద్ | 170 |
| 11. | వెలనాటి చోడులు - వి. సుందరరామ శాస్త్రి | 177 |
| 12. | కందూరు చోడులు - ఎన్.ఎస్. రామచంద్ర మూర్తి | 206 |
| 13. | కాకతీయులు - పి.వి. పరబ్రహ్మ శాస్త్రి | 220 |
| 14. | ముసునూరి నాయకులు - జె. దుర్గాప్రసాద్ | 275 |
| 15. | రాచకొండ, దేవరకొండ వెలమలు - టి. దయాకరరావు | 299 |
| 16. | గోల్కొండ కుతుబ్ షాహీలు - సయ్యద్ అయూబ్ అలీ | 312 |
| 17. | దక్కనులో మొగలుల పరిపాలన - సల్మా అహ్మద్ ఫరూకీ | 330 |

18. హైదరాబాదు ఆసఫ్ జాహీ రాజ్యస్థాపన – *హెచ్. రాజేంద్రప్రసాద్* 346

19. హైదరాబాదు రాజ్య రాజకీయ, పాలన వ్యవస్థ
– *ఎ.ఆర్. రామచంద్రారెడ్డి* 363

20. హైదరాబాదు రాజ్య స్థిరీకరణ, పునర్వ్యవస్థీకరణ 382
– *తంగెళ్లపల్లి విజయకుమార్*

21. బ్రిటీషు సార్వభౌమత్వం, హైదరాబాదురాజ్యం సైన్యసహకార పద్ధతి,
బీరారును స్వాధీన పర్చుకోవటం 408
– *గుంటూరి నాగశ్రీధర్*

22. చివరి ముగ్గురు ఆసఫ్‌జాహీలు 420
– *ఎ.ఆర్. రామచంద్రా రెడ్డి*

23. హైదరాబాద్ సంస్థానంలో చైతన్యం: సాలార్‌జంగ్ సంస్కరణలు 424
– *హెచ్. రాజేంద్రప్రసాద్*

24. తెలంగాణలోని తెలుగు ప్రజల ఆత్మగౌరవ ఉద్యమం 446
– *వై. సుదర్శనరావు*

25. హైదరాబాదు రాజ్యంలో జాతీయోద్యమం – *ఎస్. అంజయ్య* 463

26. తెలంగాణ రైతాంగ పోరాటం – *ఇనుకొండ తిరుమలి* 490

27. ఐక్య ఆంధ్రప్రదేశ్ – రాజకీయ పరిణామాలు, తెలంగాణ రాష్ట్రావిర్భావం
– *కె. రామచంద్రమూర్తి* 506

# తెలంగాణ ప్రాక్చరిత్ర

– వి.వి. కృష్ణశాస్త్రి

ఏ విధమైన లిపీ లేని వ్యక్తావ్యక్తమైన అపార, అపరిమితమైన గతాన్ని పరిశీలించేది ప్రాక్ చరిత్ర. అనంతమైన ఈ మానవ చరిత్రను అతను వాడిన వస్తు జాలాన్ని బట్టి వివిధ యుగాలుగా విభజించారు. ఈ వస్తువులలో మొదట రాతి వస్తువులు, తరువాత తామ్ర, ఆ తర్వాత కంచు, చివరిగా ఇనుప పనిముట్లు లభించాయి. అందువల్ల ప్రాక్ చరిత్రను శిలాయుగం, కాంస్య యుగం, ఇనుప యుగం అని మూడు విభాగాలుగా వర్గీకరించారు. వీటిలో శిలాయుగాన్ని ప్రాచీన శిలాయుగం, మధ్య శిలాయుగం, నవీన శిలాయుగం అని మూడు భాగాలుగా విభజించారు. వీటిలో ప్రాచీన శిలాయుగాన్ని ప్రథమ, మధ్యమ, అంతిమ అని మూడు దశలుగా వర్గీకరించారు. ఇదంతా స్థూలమైన వర్గీకరణ. వివిధ ప్రమాణాలతో ప్రాక్ చరిత్రను మరెన్నో యుగాలుగా కూడా విభజించవచ్చు.

భారతదేశంలో ప్రాచీన శిలాయుగం నుండి చరిత్ర యుగం వరకు మానవులు ఉపయోగించిన అనేక పనిముట్లు లభించాయి, లభిస్తున్నాయి. ఈ రంగంలో ఎన్నో అన్వేషణలు జరిగాయి, ఇంకా జరుగుతూనే ఉన్నాయి. లభించిన పనిముట్ల ఆధారంగా ఆనాటి సంస్కృతిని తెలుసుకోవచ్చు.

ప్రథమ ప్రాచీన శిలాయుగ సంస్కృతులు తెలంగాణలో ఆసిఫాబాదు, బాసర (ఆదిలాబాదు), నల్గొండ, మహబూబునగర్, ఖమ్మం జిల్లాలలో విస్తృతంగా కనిపిస్తాయి. చేతిగొడ్డళ్లు, గండ్రగొడ్డళ్లు, కోలగోకుడు రాళ్లు, చక్రాలు వంటి పనిముట్లు ఈ కాలానికి చెందినవి.

మధ్య ప్రాచీన శిలాయుగ సంస్కృతి ప్రధానంగా పెచ్చుతో చేసిన పనిముట్ల సంస్కృతి. నదీ తీరస్థ పర్యావరణ వ్యవస్థల్లో ఈ కాలపు ఆవాసాలు కేంద్రీకృతమై ఉన్నాయి. ఆదిలాబాదు, మహబూబునగరు, వరంగల్లు, కరీంనగరు, నల్లగొండ, నిజామాబాదు, ఖమ్మం జిల్లాలలో ఈ సంస్కృతికి చెందిన స్థలాలు విస్తరించి ఉన్నాయి.

చేరిన కొన్ని కుల సంఘాలు. బెల్లయ్య నాయక్ తెలంగాణ ఘర్షణ సమితిని ఏర్పాటు చేశాడు. 2006లో సి.విట్ఠల్ ప్రభుత్వోద్యోగుల యునైటెడ్ యాక్షన్ కమిటీని స్థాపించాడు. ఆచార్య కోదండరాం తెలంగాణ విద్యావంతుల వేదికను స్థాపించాడు. ఆయన అనంతరం మల్లేపల్లి లక్ష్మయ్య దీన్ని నడిపాడు. 2007లో ఉద్యోగుల జెఏసికి సుధాకర్, విట్ఠల్‌లు అధ్యక్ష, కార్యదర్శులయ్యారు.

వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కాంగ్రెస్‌ను వీడి సొంత పార్టీ పెట్టుకోవడంతో, కాంగ్రెస్ అధిష్ఠానం ప్రజారాజ్యం పార్టీ స్థాపకుడు, రాజకీయ నేతగా మారిన హీరో కె. చి రంజీవితో బేరసారాలకు తొందరపడింది. వయోవృద్ధుడైన కె. రోశయ్య స్థానంలో రాయలసీమకు చెందిన యువరాజకీయనాయకుడు ఎన్. కిరణ్ కుమార్ రెడ్డిని ముఖ్యమంత్రిగా నియమించింది. కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీని, చిరంజీవి ఆమె నివాసంలో 2011 ఫిబ్రవరి 6న కలిసి 50 నిమిషాల పాటు చర్చించాడు. ఈ సమావేశానికి సీనియర్ కాంగ్రెస్ నాయకులు వీరప్ప మొయిలీ, ఎ.కె. ఆంటోనీలు హాజరయ్యారు. అంతకుముందు హైదరాబాదులో చిరంజీవిని ఆయన ఇంట్లోనే కలుసుకోవడానికి ఆంటోనీ ప్రత్యేక విమానంలో వచ్చాడు. 10, జనపథ్ వెలుపల ఉన్న పత్రికా విలేఖరులకు చిరంజీవి ఇలా చెప్పాడు: "మేము పిఆర్‌పిని కాంగ్రెస్‌లో విలీనం చేయడానికి నిర్ణయించుకున్నాం. ఇది ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొనే. రాష్ట్రానికీ, ఇరుపార్టీలకూ కూడా ఇది చారిత్రిక సందర్భం."

తరువాత చిరంజీవిని పర్యాటక శాఖకు ఇండిపెండెంటు చార్జితో సహాయమంత్రిగా నియమించారు.

## ఉద్యమాన్ని తీవ్రతరం చేసిన టిజాక్

హైదరాబాదు, ఢిల్లీలలో ప్రభుత్వాలపై ఒత్తిడి తేవడానికి టిజాక్ కార్యక్రమాల పరంపరను చేపట్టింది. 2011 మార్చి 5న సహాయ నిరాకరణోద్యమం ప్రారంభించింది. టిఎన్‌జివోల నాయకుడు స్వామిగౌడ్, ఉద్యోగులు హాజరు పట్టికల్లో సంతకాలు చేస్తారు కాని పనిచేయరన్నాడు. తెలంగాణలోని అన్ని జిల్లాలలో సహాయ నిరాకరణోద్యమం 2011 ఫిబ్రవరి 17 నుండి మార్చి 4 వరకు జరిగింది. మార్చి 1 న టిజాక్ అన్ని జిల్లాలలోనూ రైల్‌రోకో కార్యక్రమం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో 1700 మందికి పైగా అరెస్టయ్యారు. మార్చి 10న టాంక్‌బండ్‌పై నిర్వహించిన మిలియన్ మార్చ్

గొప్పగా సఫలమైంది. ఆచార్య కోదండరాం, నాయిని నరసింహారెడ్డిలను ముందుగానే నిర్బంధంలోకి తీసుకున్నారు. వందలాది మంది అరెస్టయ్యారు. ఊహించని మార్గాల గుండా జనం టాంక్‌బండ్‌ను చేరుకున్నారు. సాయంత్రం 3 గంటలకల్లా వేలాదిమంది ఆందోళనకారులు టాంక్‌బండ్ పైకి చేరుకున్నారు. నిజామాబాదు కాంగ్రెస్ ఎంపీ మధుయాష్కీని జనం రాజీనామా చేయమని డిమాండు చేశారు. ఆ వైపుగా జీపులో వెడుతూ చేయి ఊపిన కె. కేశవరావును జనం హేళన చేశారు. అక్కడ జరిగిన గందరగోళంలో టాంక్‌బండ్ మీది సిద్ధేంద్రయోగి, ముట్నూరి కృష్ణారావు, సర్ ఆర్థర్ కాటన్, కందుకూరి వీరేశలింగం, అన్నమాచార్యులు, ఎర్రాప్రగడ, బళ్లారి రాఘవ, శ్రీకృష్ణదేవరాయలు, బ్రహ్మనాయుడు, గురజాడ అప్పారావు, రఘుపతి వేంకటరత్నం నాయుడు, త్రిపురనేని రామస్వామి చౌదరిల విగ్రహాలు కూలిపోయాయి. కొన్ని విగ్రహాలను హుసేన్‌సాగర్‌లోకి విసిరివేశారు. ఉద్యమ నాయకులు మళ్లీ మళ్లీ విజ్ఞప్తి చేసినప్పటికీ అల్లరిమూకలు విధ్వంసం ఆపలేదు. విధ్వంసాన్ని చిత్రీకరిస్తున్న కెమెరాలను లాక్కొని హుసేన్‌సాగర్‌లోకి విసిరివేశారు. సాయంత్రం 5 గంటలకు పోలీసులు వదిలిపెట్టిన కోదండరాం టాంక్‌బండ్‌కు రాగా, జనం ఆయన్ని పోతన విగ్రహం వద్ద నిలుచుని ఉన్న కెసిఆర్ దగ్గరికి ఊరేగింపుగా తీసుకొని వచ్చారు. మిలియన్ మార్చ్‌లో పాల్గొనకుండా సాయంత్రం 5 గంటల వరకు పోలీసులు ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థులను నిరోధించారు. పోలీసులు కోదండరాం, కెసిఆర్, హరీష్‌రావులపై కేసులు పెట్టారు.

రోడ్ల పక్కన వంటావార్పు కార్యక్రమం 2011 జూన్ 19న నిర్వహించారు. నిరసనరూపంగా ఈ వంటావార్పు కార్యక్రమాల్లో టిజాక్ చైర్మన్ కోదండరాం, టిఆర్ఎస్ శాసనసభాపక్ష నాయకుడు ఈటెల రాజేందర్ తదితర వందలాది నాయకులు పాల్గొన్నారు. హైటెక్ సిటీలో సినీనటుడు సుమన్ కార్యక్రమాన్ని ప్రారంభించగా, సికిందరాబాదు క్లాక్ టవర్ వద్ద కోదండరాం, తదితర నాయకులు ప్రసంగించారు.

తెలంగాణ సిద్ధాంతకర్త, మేధావిగా మన్ననలు పొందిన ప్రొ. జయశంకర్ 2011 జూన్ 21 ఉదయం 11.15 గంటలకు హనుమకొండలోని తన స్వగృహంలో మరణించాడు. 1950 ల నుండీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం కలలుకని అనవరతంగా కృషి చేసిన ఆయన, కొత్తరాష్ట్రం ఏర్పాటును చూడకుండానే కన్నుమూశాడు. మరుసటిరోజు వేలాదిమంది అనుయాయులు, అభిమానుల సమక్షంలో ఆయన దహన సంస్కారాలు జరిగాయి.

రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు రెండింటికీ ఇబ్బంది కలిగించిన సకల జనుల సమ్మె 2011 సెప్టెంబరు 13న ప్రారంభమయింది. దానికి ఒకరోజు ముందు సన్నాహక ప్రయత్నంగా కరీంనగర్ ఎస్ఆర్ఆర్ కళాశాలలో భారీర్యాలీ నిర్వహించారు. దీన్ని 'జనగర్జన' అన్నారు. టిఆర్ఎస్, బిజెపి, వామపక్షాలు ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి ముందుకు వచ్చాయి. సమ్మె చేస్తున్న ఉద్యోగులపట్ల కఠినంగా వ్యవహరించమని, ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి అన్ని ప్రభుత్వ కార్యాలయాలకూ ఉత్తరువులు జారీ చేశాడు. ఉద్యోగులు గైర్హాజరైన రోజులకు వేతనాన్ని కోస్తూ జిఓ 177 జారీ అయింది. మొత్తం ప్రభుత్వోద్యోగ సంఘాలన్నీ సమ్మెలో పాల్గొనడంతో, ఈ సాధారణ సమ్మెలో 4 లక్షలకు పైగా ఉద్యోగులు పాల్గొన్నారు. 134 ఉద్యోగ సంఘాలు సమ్మెలో పాల్గొన్నట్లు స్వామిగౌడ్ చెప్పాడు. టిఎన్‌జీవో ప్రధాన కార్యదర్శి దేవీప్రసాద్ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నాడు. 65 వేల సింగరేణి కార్మికులు, 6 లక్షల బీడీ కార్మికులు కూడా సమ్మెలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన తరువాత ఉద్యోగులు తాము కోల్పోయిన వేతనాలకంటే ఎక్కువే లాభం పొందుతారని కెసిఆర్ వాగ్దానం చేశాడు. సమ్మె మొదటిరోజున అధికార వర్గాల ప్రకారం ప్రభుత్వం దాదాపు 1300 కోట్ల రూపాయల నష్టం పొందింది. 42 రోజుల తరువాత సమ్మె విరమించారు. 2011 సెప్టెంబరు 19న సడక్ బంద్ అనే మరో కార్యక్రమం చేపట్టారు. సాగరహారం అనే పేరుతో 2012 సెప్టెంబరు 30న మరో పెద్ద మార్చ్ నిర్వహించారు.

బిజెపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యూనిట్ అధ్యక్షుడు జి. కిషన్‌రెడ్డి 2012 జనవరి 19న మహబూబ్‌నగర్‌లో తెలంగాణ పోరుయాత్ర ప్రారంభించాడు. తెలంగాణలో 88 నియోజకవర్గాలలో యాత్ర సాగించి, 2012 ఫిబ్రవరి 9న భద్రాచలంలో ముగించాడు. కొత్త ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ఆయన దీక్ష చేపట్టి 2012 సెప్టెంబరు 3 నుండి మూడురోజులపాటు నిరసన తెలిపాడు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకుడు ప్రకాష్ జావడేకర్, ఆచార్య కోదండరాంలు పాల్గొన్నారు. 2014లో ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టినప్పుడు కిషన్ రెడ్డి ఢిల్లీలోని ఆంధ్రప్రదేశ్ భవన్‌లో మూడు రోజులు నిరాహార దీక్ష చేశాడు.

తెలంగాణ రాష్ట్ర సాధన నిమిత్తం పోరాటానికి అనేక సంస్థలు ఏర్పడ్డాయి. ప్రజాగాయకుడు గద్దర్ తెలంగాణ ప్రజాఫ్రంట్ స్థాపన సమావేశానికి 2010 అక్టోబరు 9న అధ్యక్షత వహించాడు. అరుణోదయ విమల గద్దర్‌తో విభేదించి సమావేశం నుండి వెళ్లిపోయింది. తరువాత ఆమె 2011 ఫిబ్రవరి 21న హనుమకొండలో అంబేద్కర్

విగ్రహం వద్ద తెలంగాణ యునైటెడ్ ఫ్రంట్‌ను స్థాపించింది. మాజీ కేంద్ర మంత్రి అజిత్‌సింగ్ ఈ సమావేశానికి ప్రత్యేక అతిథిగా హాజరయ్యాడు.

ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసులు లాఠీఛార్జీ చేయడంతో తెలంగాణ ఉద్యమం ఒక తీవ్రమైన మలుపు తీసుకుంది. శ్రీకృష్ణ కమిటీకి ప్రభుత్వం ఇచ్చిన సమాచారానికి వ్యతిరేకంగా విద్యార్థులు శాంతియుతంగా నిరసన తెలుపుతున్నారు. సాయంత్రం విద్యార్థులు తెలంగాణ తల్లి విగ్రహం వైపు వెళుతూ వుండగా విద్యుత్ ఆగిపోయింది. ఎవరో పోలీసులు మీద రాళ్లు విసిరారు. బదులుగా పోలీసులు లాఠీఛార్జ్ చేసి బాష్పవాయు గోళాలు పేల్చారు. విద్యార్థులను చూడటానికి వెళ్లిన ప్రముఖ విద్యావేత్త చుక్కారామయ్య, ఆచార్య కోదండరాం, ఆచార్య నాగేశ్వర్ తదితరులను పోలీసులు అనుమతించలేదు. విశ్వవిద్యాలయ ప్రాంగణంలో రాత్రి 11 వరకు ఉద్రిక్త పరిస్థితి కొనసాగింది. పోలీసుల లాఠీఛార్జిలో 50 మంది విద్యార్థులు, 20 మంది పత్రికా ప్రతినిధులు గాయపడ్డారు. ఆచార్య కోదండరాం మానవహక్కుల సంఘానికి ఫిర్యాదు చేశాడు. ఆయన హోం మంత్రి సబితా ఇంద్రారెడ్డిని, పోలీస్ కమీషనర్ ఎ.కె. ఖాన్‌ను తప్పుపట్టాడు. జస్టిస్ శ్రీకృష్ణ కమిటీకి ఇచ్చిన రెఫరెన్సు పాయింట్లకు వ్యతిరేకంగా నిరసన తెలుపుతూ 15 మంది శాసన సభ్యులు రాజీనామా చేశారు. విద్యార్థుల జాక్ ఇచ్చిన పిలుపునకు స్పందించి వేలాది విద్యార్థులు ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆర్ట్స్ కళాశాల ముందు 2010 ఫిబ్రవరి 21న గుమిగూడారు. అందరి సమక్షంలో యూనివర్సిటీ విద్యార్థి సిరిపురం యాదయ్య తనను తాను దహనం చేసుకున్నాడు.

కమిషన్‌ను నియమించిన తరువాత సంవత్సరంలోపునే జస్టిస్ శ్రీకృష్ణ కమిటీ 2011 డిసెంబరు 30న కేంద్ర హోంమంత్రికి తన నివేదికను సమర్పించింది. అది ఆరు ప్రత్యామ్నాయాలను సూచించింది. వాటిలో ఒకటి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు. మరొకటి రాష్ట్రాన్ని సమైక్యంగా ఉంచడం. ఈ నివేదికలో 8వ అధ్యాయాన్ని బహిరంగ పరచలేదు. దానిలో ఉన్న కొన్ని అభ్యంతరకర సూచనలను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎల్. నరసింహారెడ్డి బయటపెట్టాడు. మొత్తంమీద ఆ నివేదిక జస్టిస్ కృష్ణ, దుగ్గల్ తదితర కమిటీసభ్యుల కృషిఫలితం. ఈ నివేదికను యుపిఏ ప్రభుత్వం పరిగణనలోనికి తీసుకోలేదు. కొన్ని నెలలపాటు కాంగ్రెసులో స్తబ్ధత ఏర్పడింది. ఆ సమయంలో టిజాక్ ఉద్యమాన్ని కొనసాగించింది. టిఆర్ఎస్ కొన్ని కార్యక్రమాలలో పాల్గొన్నది. మరికొన్నిటిలో దూరంగా ఉంది. కె. రోశయ్య

స్థానంలో ముఖ్యమంత్రి అయిన ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి మొత్తం పరిస్థితి అంతా తన నియంత్రణలో ఉన్నట్లుగా నటిస్తున్నాడు. వాస్తవానికి సొంత పార్టీలోని తెలంగాణ నేతలే అతణ్ణి గౌరవించడం లేదు. కనీసం సీమాంధ్రనాయకులు కూడా అతని వెంట లేరు. అందరికీ ఎవరి సొంత ప్రణాళికలు వారికున్నాయి. ఎవరి ముఠానాయకులు వారికి ఢిల్లీలో పనిచేస్తున్నారు.

2013 ఏప్రిల్ 27న టిజాక్ సంసద్ యాత్ర – చలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపట్టింది. తెలంగాణ ఆందోళనకారులను ఢిల్లీకి తీసుకుపోయిన రైలుకు, తెలంగాణ ఎక్స్‌ప్రెస్ అని పేరు పెట్టారు. ఆచార్య కోదండరామ్ నాయకత్వంలో 2013 ఏప్రిల్ 29న రెండురోజుల దీక్ష ప్రారంభమైంది.

2013 జూన్ 2 న నిజాం కాలేజి మైదానంలో టిఆర్ఎస్ తెలంగాణ ఆత్మగౌరవసభ నిర్వహించింది. కెసిఆర్ సమక్షంలో కాంగ్రెస్ ఎంపిలు జి. వివేక్, మంద జగన్నాథం, మాజీ ఎంపి కె. కేశవరావ్, మాజీ మంత్రి జి. వినోద్ టిఆర్ఎస్ పార్టీలో చేరారు.

టిజాక్ పిలుపిచ్చిన మరో ప్రత్యక్ష చర్యా కార్యక్రమం చలో అసెంబ్లీ 2013 జూన్ 14 న జరిగింది. అసెంబ్లీ ప్రాంతమంతా వివిధ జిల్లాలనుండి వచ్చిన వేలాది ప్రజలతో యుద్ధరంగాన్ని తలపించింది. వారిని చెదరగొట్టడానికి పోలీసులు బాష్పవాయువును ప్రయోగించారు. పోలీసులు నలభైఏడుమంది ఎమ్మెల్యేలనూ, 14 మంది ఎమ్మెల్సీలనూ, ఒక ఎంపీనీ నిర్బంధంలోకి తీసుకున్నారు. టిఆర్ఎస్ శాసనసభ్యుడు దాస్యం వినయభాస్కర్, విద్యాసాగర్‌రావులు అసెంబ్లీ భవనం కప్పుమీదికి ఎక్కి నల్లజెండాలు ఊపారు. 2013 ఆగస్టు 19 నుండి ఆరు రోజులపాటు ఇందిరాపార్కు వద్ద టిజాక్ శాంతిదీక్ష నిర్వహించింది. సీమాంధ్ర ప్రజలను రాష్ట్ర విభజనకు సహకరించి, శాంతిని పరిరక్షించమని కోరడమే ఈ దీక్ష లక్ష్యం.

## సమైక్య ఆంధ్ర ఉద్యమం

2009 డిసెంబరు 9 రాత్రి హోం మంత్రి చిదంబరం చేసిన చారిత్రిక ప్రకటనకు వెనువెంటనే సమైక్యాంధ్ర ఉద్యమం ప్రారంభమైంది. విజయవాడ ఎంపి లగడపాటి రాజగోపాల్ చాలా చురుకుగా ఉండి, మొట్టమొదట రాజీనామా చేశాడు. హోంమంత్రి అఖిలపక్ష సమావేశానికి పిలిచి, ప్రధాన రాజకీయ పార్టీలు రాష్ట్ర విభజన సమస్యపై